దంచికొట్టిన వాన..రోడ్లన్నీ జలమయం

బతుకమ్మకుంట సాయిమధురానగర్‌లో వరదనీరు

ఛే నంబర్‌లో రోడ్డుపై నిలిచిన వరదలో నుంచే వాహనాల రాకపోకలు

అంబర్‌పేట, సెప్టెంబర్ 24 : అంబర్‌పేటలో మంగళవారం ఉదయం నుంచి వాన దంచికొట్టింది. మధ్యాహ్నం ఏకధాటిగా కురిసిన వర్షానికి నియోజకవర్గంలోని పలు బస్తీల్లో వరదనీరు చేరింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధానంగా తిలక్‌నగర్ చౌరస్తా, ఛే నంబర్ చౌరస్తా, బతుకమ్మకుంట సాయిమధురానగర్, వైభవ్‌నగర్, గాయత్రి టవర్, సీపీఎల్ మెయిన్‌రోడ్డు వరదమయంగా మారాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ఛే నంబర్‌లో రోడ్డు మొత్తం వరద చేరడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. మొత్తం మీద మధ్యాహ్నం కురిసిన వర్షానికి రోడ్లు జలమయం కావడంతో జనాలు,వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

అతిపెద్ద శ్రీ మహాశక్తి దుర్గామాత

విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

ఛాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లేగ్రౌండ్‌లో రూపుదిద్దుకుంటున్న 72 అడుగుల ఎకో ఫ్రెండ్లీ శ్రీ మహాశక్తి దుర్గామాత విగ్రహ నమూనా చిత్రం పోస్టర్‌ను శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ యాదవ్,గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ ప్రతినిధి ఓం ప్రకాశ్ భీష్వ,దిలీప్ ఘనాతే,సతీష్ గౌడ్, ఆశిష్,బాబ్జీ,శ్రీకాంత్,బాబు ఆంటో, మధు, ప్రభు,సుమన్ తరుణ్ తదితరులు కలిసి ఆవిష్కరించారు. – సుల్తాన్‌బజార్

తెలుగు విశ్వవిద్యాలయం పేరును యథావిధిగా కొనసాగించాలి

కాచిగూడ,సెప్టెంబర్ 24: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును యథావిధిగా కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘాలు విజ్ఞప్తి చేశాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు భాష మాట్లాడే ప్రజల పక్షాన ధైర్యంగా నిలబడి,ప్రత్యేక రాష్ట్రాన్ని కాంక్షిస్తూ 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి తెలుగు ప్రజల కోసమే అమరుడైన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైశ్య హాస్టల్ ట్రస్ట్‌బోర్డు, పాలకవర్గం సభ్యులు, తెలంగాణ ఆర్యవైశ్య సంఘాల నేతలు జి.ధనుంజయ, వి.నగేశ్,రఘువీర్,ఉప్పల రాజేశ్వర్, రవిప్రసన్నకుమార్,రాజేశ్వర్‌రావు,మధు, కొట్రికే భాస్కర్‌గుప్తా, జయప్రకాశ్‌రామ్, దయాకర్‌గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలి



ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో మాట్లాడుతున్న విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ షేక్‌ఖాసీం

మెహిదీపట్నం, సెప్టెంబర్ 24 : ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కార్పొరేటర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గం విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ డాక్టర్ షేక్ ఖాసీం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి డివిజన్‌లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను వివరించారు.దీనికి స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ప్రజలతో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

డ్రైనేజీ పనులు వేగంగా పూర్తి చేయాలి

టోలిచౌకి చౌరస్తాలో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ తదితరులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 24: ప్రజలకు డ్రైనేజీ సమస్యలు లేకుండా చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులు వేగంగా పూర్తి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం ఉదయం టోలిచౌకి చౌరస్తాలో ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్,జీహెచ్‌ఎంసీ సర్కిల్ –13 ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. టోలిచౌకి చౌరస్తాలో జరుగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలేరుకు ఆహ్వానం

హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ జోనల్ లెవెల్‌లో ఈ నెల 25న కాచిగూడలో నిర్వహించే ఆటల పోటీలకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మంగళవారం డిప్యూటీ ఈవో విజయలక్ష్మి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ సుమన్, ఖాజా నిజాముద్దీన్, కాచిగూడ గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి, టీచర్ రవూఫ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి గేమ్స్ ప్రారంభానికి రావాలని ఆహ్వానించారు. కాచిగూడలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఉదయం 9 గంటలకు ఈ గేమ్స్ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. – అంబర్‌పేట

అన్నదానం: అన్ని దానాలలో ఎంతో విలువైన దానం అన్నదానమని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానాలో సుమారు 600 మంది పేద రోగి సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్,సభ్యులు శ్రీధర్ నాయుడు,ఏపీఆర్‌వో మహ్మద్ వహీద్, క్యాన్సర్ దవాఖాన సిబ్బంది శివకుమార్,చంద్రశేఖర్, సభ్యులు సుదర్శన్,ముస్తఫా షరీఫ్,హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజలకు సదుపాయాలను కల్పించడానికి అభివృద్ధి పనులు చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు.మంగళవారం మెహిదీపట్నం,మల్లేపల్లి,ఆసిఫ్‌నగర్ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్‌ను కలిసి పలు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. వర్షం నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకీకరించడానికి తాము చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పేర్కొన్నారు.
– మెహిదీపట్నం సెప్టెంబర్ 24

మెహిదీపట్నం, సెప్టెంబర్ 24 : దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి శాయశక్తులా కృషి చేస్తానని కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు బోగి బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి ఎన్నికలు అత్యంత ఉత్కంఠ వాతావరణంలో జరిగాయి. బస్తీ

లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి

అధ్యక్షుడిగా బోగి బాల్‌రాజ్

పెద్దలు చిట్టీల ద్వారా అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.దీంతో బోగి బాల్‌రాజ్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా గౌతం అనిల్,కోశాధికారిగా పి.శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోగి బాల్‌రాజ్ మాట్లాడుతూ అందరి సహాయ,సహకారాలు,సూచనలతో దసరా ఉత్సవాలను అక్టోబర్ 12న లంగర్‌హౌస్ సంగం రాంలీలా మైదానంలో జరిగే కార్యక్రమంను వైభవంగా నిర్వహిస్తామన్నారు. దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఉదయ్‌కుమార్,కృష్ణాయాదవ్,గోవర్ధన్ రావు, రవీందర్‌రెడ్డి, వసంత్ రెడ్డి, గడ్డి శేఖర్ ,పూర్ణ చందర్ ,సంజయ్ పాల్గొన్నారు.



లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి సభ్యులు

అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడికి పరామర్శ

బద్దుల బాబురావుయాదవ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

కాచిగూడ,సెప్టెంబర్ 24: కాచిగూడ డివిజన్‌లోని నింబోలిఅడ్డా ప్రాంతానికి చెందిన అఖిల భారత యాదవ సహాసభ అధ్యక్షుడు,శ్రీశైలం అన్నదాన సత్రం అధ్యక్షుడు, యాదాద్రి యాదవ సత్రాల అధ్యక్షుడు బద్దుల బాబురావుయాదవ్(82) కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బద్దుల బాబురావుయాదవ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యపరంగా అన్ని విధాలుగా బాబురావుయాదవ్‌కు సహాయ, సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఓం ప్రకాశ్‌యాదవ్, రవీందర్ యాదవ్, జగ్గుయాదవ్, కృష్ణయాదవ్, పాల్గొన్నారు.

కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి

పవన్‌కుమార్ యాదవ్

కాచిగూడ,సెప్టెంబర్ 24: ప్రభుత్వం తెలంగాణలోని కళాకారులకు పెన్షన్లు ఇచ్చి, వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ కళాకారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి, యాంకర్ పవన్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం చెప్పల్‌బజాలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై పాటలు పడిన కళాకారులు 70 ఏండ్లకు పైబడి ఉండడంతో అనేక అనారోగ్య , ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారనారు.వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాకారుల కుటుంబాలకు పెన్షన్, ఉచిత వైద్యం, ఇండ్ల స్థలాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాపూఘాట్‌లో

పనుల పర్యవేక్షణ

మహాత్మాగాంధీ జయంతి కోసం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో ఉన్న బాపూఘాట్‌లో ఏర్పాట్లు కోసం మంగళవారం అధికారుల బృందం పర్యటించింది. హైదరాబాద్ ఆర్డీవో మహిపాల్ నేతృత్వంలో ప్రభుత్వశాఖల అధికారులు బాపూఘాట్‌లో గాంధీ జయంతి కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.– మెహిదీపట్నం

ఎంఈడీ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రా ములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పా రు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

రేపటి నుంచి గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్

గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ కప్‌ను ఆవిష్కరిస్తున్న ఉత్తమ్‌కుమార్ మండి తదితరులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 24 : హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి 29 వరకు తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024 గోల్ఫ్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు పీజీటీఐ సీఈవో ఉత్తమ్‌కుమార్ మండి అన్నారు. ఈ మేరకు మంగళవారం గోల్కొండ సమీపంలో ఉన్న హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో టోర్నమెంట్ వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.తెలంగాణ టూరిజం అసోసియేట్ పార్టనర్, డీఎస్ఆర్ బిల్డర్స్ సమర్పిస్తున్నారని ఉత్తమ్‌కుమార్ మండి తెలిపారు. కోటి రూపాయల ప్రైజ్ మనీ ఉంటుందని,126 మంది దేశ,విదేశీ ఆటగాళ్లు పాల్గొంటారని చెప్పారు.ఈ సమావేశంలో హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీకే రాజు,డీఎస్ఆర్ బిల్డర్స్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్ డి.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

దొరికిన పర్సు అప్పగింత



సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 24: రోడ్డుపై దొరికిన పర్సును సుల్తాన్‌బజార్ పోలీసులకు అందజేసి స్థానిక పుట్‌పాత్ వ్యాపారులు మానవత్వాన్ని చాటుకున్నారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22న మధ్యాహ్నం ఉస్మానియా మెడికల్ కళాశాల పఠాన్‌చెరువు బస్‌స్టాప్ పక్కన ఉన్న సులభ్‌కాంప్లెక్స్ పుట్‌పాత్‌పై పర్సు పడి ఉంది.కాగా ఈ విషయాన్ని గమనించిన పుట్‌పాత్ వ్యాపారులు ఎం రమేష్,దేశగౌడ్ ఆనంద్‌కుమార్‌లు గుర్తించి దొరికిన పర్సును సుల్తాన్‌బజార్ పోలీసులకు అందజేశారు.ఆ పర్సులో మంగళసూత్రం, గొలుసు,చెవి కమ్మలు సుమారు మూడున్నర తులాల బంగారం ఉండవచ్చని, వెయ్యి రూపాయల నగదు ఉన్న ట్లు పోలీసులు గుర్తించారు.పర్సు పోగొట్టుకున్న వాళ్ళు నేరుగా సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించి తమ పర్సు ను తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ పర్సును తీసుకునేందుకు ఎవరూ రానియెడల 102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు చేస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మన సంస్కృతిని.. ప్రతిబింబిస్తాయి

నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో జరుగుతున్న 49వ అఖిల భారత సంగీత నృత్యోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో భరతనాట్య గురువులు హరిమంగళం పల్లి, సత్యమేనాని పాల్గొని శాస్త్రీయ నృత్యరీతులు, లలిత కళల గురించి ఔత్సాహిక కళాకారులకు ప్రయోగాత్మకంగా వివరించారు. వక్తలు జి. వసుంధర, నర్తకీ మాధవీమాల వారిని సత్కరించారు.– తెలుగు యూనివర్సిటీ

రైల్వే యార్డ్‌లో బైక్ మాయం

కేసు నమోదు

కాచిగూడ, సెప్టెంబర్ 24: రైల్వే యార్డ్‌లో పార్కింగ్ చేసిన ఓ బైక్ మాయమైన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది.ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం సరూర్‌నగర్ ప్రాంతానికి చెందిన శివ రామ్‌ప్రసాద్(59) రైల్వే ఉద్యోగి. ఈ నెల 16న కాచిగూడ రైల్వే యార్డ్‌లో ఏపీ 09 సీసీ 4315 హీరోహోండా బైక్‌ను పార్కింగ్ చేసి తరువాత వచ్చి చూసేసరికి తన బైక్ కనబడలేదు.
చుట్టు పక్కల, ఇతర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. శివ రామ్‌ప్రసాద్ మంగళ వారం కాచిగూడ రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గోషామహల్ సర్కిల్‌లో సమస్యలు పరిష్కరించండి

అబిడ్స్, సెప్టెంబర్ 24 : గోషామహల్ నియోజకవర్గంలోని హిందీనగర్ నుంచి గోషామహల్ సర్కిల్ వరకు సీవరేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం పనులు మంజూరు అయినప్పటికీ రోడ్ కటింగ్ కోసం సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ క్రమంలో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్ గౌడ్ మంగళవారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీవరేజీ నిర్మాణ పనుల జాప్యం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ మైనార్టీ నాయకుడు అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు వస్తే కాని..

స్పందించని ఎమ్మార్వో

ఖైరతాబాద్, సెప్టెంబర్ 24 : ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్ర భుత్వ స్థలం వివాదంలో ఉండగా, కొంద రు ప్రైవేట్ వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం కోర్టు కేసు నడుస్తుండగా నే అక్కడ గదిని నిర్మించడంతో ఇటీవల ఓ వ్యక్తి ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. కాగా నిర్మాణాలు చేపట్టి నెలలు గడుస్తున్నా ఎమ్మార్వో స్పందించలేదని స్తానికులు ఆరోపిస్తున్నారు.

తిరుపతి లడ్డూ అపవిత్రంపై నిరసన

ఖైరతాబాద్, సెప్టెంబర్ 24 : తిరుపతి లడ్డూను అపవిత్రం చేయడాన్ని నిరసిస్తూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ అడహక్ సభ్యులు మంగళవారం సాయంత్రం బడా గణేశ్ మండపం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు మహేందర్ బాబు డిమాండ్ చేశారు. అలాగే త్వరలోనే మహాగణపతికి వచ్చిన విరాళాల విషయంలో స్పష్టత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్ యాదవ్, బాక్సర్ అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మేరు భవన నిర్మాణం కోసం కృషి చేయండి

ఉప్పల్ భగాయత్‌లోని మేరు భవన నిర్మాణం కోసం కృషి చేయాలంటూ ఆర్. క్రిష్ణయ్యను కోరుతున్న దృశ్యం

అబిడ్స్, సెప్టెంబర్24: ఉప్పల్ భగాయత్‌లోని మేరు కులస్తులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మేరు భవన నిర్మాణం కోసం సహకరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మేరు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మేరు కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు నాయకులు కూడా సహకరించాలన్నారు.
కేంద్రం నుండి మేరు కులస్తులకు 50 వేల కుట్టు మిషన్లు అందించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ రాజ్, శివ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 24: నగరంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతూ మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ప్రతినిధి బృందం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ నగర అధ్యక్షుడు ఆరుట్ల రాజ్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శి జేరుపోతుల కుమార్ మాట్లాడుతూ.. దళితుల సంక్షేమం కోసం తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

బీసీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి

మారేడ్‌పల్లి,సెప్టెంబర్ 24: బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్ర భుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లో మంగళవారం ఓ హోటల్ లో జరిగిన తెలంగాణ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సం క్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు తిరుపతయ్య, నిరంజన్, యూనియన్ నాయకులు ఎం. గోపీకృష్ణ, పాశం ప్రభాకర్, కమలాకర్, నరసింహ, వెంకటేశ్, శివప్రసాద్, శ్రీశైలం పాల్గొన్నారు.

బోధన్ రైల్లో దొంగతనం

కేసు నమోదు చేసిన పోలీసులు

కాచిగూడ,సెప్టెంబర్ 24: బోధన్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి ఖరీదైన సెల్‌ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం కామారెడ్డిలోని కంచాపూర్‌కు చెందిన దావూద్ కుమారుడు షేక్ షనవాజ్(23) మంగళవారం బోధన్ రైల్లో వెళ్తుండగా మార్గమధ్య సీతాఫల్‌మండీ రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి షేక్ షనవాజ్ జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

స్వచ్ఛ ఆటోల్లోనే చెత్త వేయాలి..

హిమాయత్‌నగర్, సెప్టెంబర్24: చిరు వ్యాపారస్తులు బహిరంగ ప్రదేశాలతోపాటు రోడ్లపై చెత్త, వ్యర్థాలను వేయకుండా స్వచ్ఛ ఆటోలోనే వేయాలని అంబర్‌పేట సర్కిల్–16 ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత అన్నారు. మంగళవారం నారాయణగూడలోని మెల్కోటే పార్కు సమీపంలో తోపుడు బండ్లపై వ్యాపారం, వారాంతపు సంతలో కూర గాయాలు విక్రయించే చిరు వ్యాపారస్తులపై స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్ తిరుపతి నాయక్ పాల్గొన్నారు.